

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com



నిజామాబాద్
కామారెడ్డి

మంగళవారం 20 మే 2025 5 పేజీలు


## పెరుగుతున్న అనుమానాస్పద హత్యలు..

# దూరమవుతున్న అనుబంధాలు..

**సూర్య, ఆర్మూర్ ప్రతినిధి**

**భార్య భర్తల బంధాలు దూరమవుతున్నాయి. .పెళ్లి పందిరిలో చేసిన ప్రమాణాలను మరచిపోతున్నారు. అగ్ని సాక్షిగా చేసిన బాసలు కనుమరుగవుతున్నాయి. అక్రమ సంబంధం అనే అనుమాన పెనుభూతం పెరిగి హత్యలకు దారితీస్తున్నాయి. ఆర్మూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో హత్య నేరాలు పెరుగుతున్నాయి.**





గత వారం రోజుల క్రితం మామిడిపల్లిలో అనుమానస్పద స్థితిలో భార్య మృతి చెందింది. దీనిని మరొక ముందే సోమవారం మరో అనుమానాస్పద మృతి చోటు చేసుకుంది. అక్రమ సంబంధమనే అనుమానం పెనుభూతంలా మారి హత్యలకు దారి తీస్తున్నాయి. ఆర్మూర్ పట్టణంలోని పెద్ద బజార్ కు చెందిన గంగాధర్ అలియాస్ గంగారెడ్డి అనే వ్యక్తి తన భార్య అంజలిని కత్తితో గొంతు కోసి హత్య చేశాడు. అక్రమ సంబంధం విషయంలో అనుమానం పెంచుకొని గొంతు కోసి హత్యకు పాల్పడినట్లు తెలిసింది.సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. హత్య జరిగిన స్థలాన్ని జిల్లా సిపి సాయి చైతన్య, ఆర్మూర్ ఎసిపి వెంకటేశ్వర రెడ్డి, ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ గౌడ్ పరిశీలించి హత్య ఘటన వివరాలను తెలుసుకున్నారు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ఫార్మర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ హెచ్ ఓ తెలిపారు. కాగా గత వారం రోజుల (మిగతా 2లో)

## పకడ్బందీగా ఇంటర్

# సప్లిమెంటరీ పరీక్షలు

### - కలెక్టర్ ఆదేశం

### - సీ.ఎస్., డి.ఓ.ల సమావేశంలో ఇంటర్ విద్య అధికారి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

2024-25 విద్యా సంవత్సరం ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలను విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఇంటర్ బోర్డు రూపొందించిన నియమ, నిబంధనల మేరకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపుడి రవికుమార్ అన్నారు. మే 22వ తేదీ నుండి ప్రారంభం కానున్న పరీక్షల నిర్వహణ కోసం సోమవారం నిజామాబాద్ ప్రభుత్వ బాలుర (ఖిల్లా) జూనియర్ కళాశాలలో నిర్వహించిన చీఫ్ సూపరింటెండెంట్‌లు, డిపార్ట్మెంటల్ అధికారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ ఆధ్వర్యంలో ఇదివరకే అన్ని విభాగాల అధికారుల సమన్వయ సమావేశం నిర్వహించడం జరిగిందని అన్నారు. ప్రతి పరీక్షా(మిగతా 2లో)



## ఇందిరా సౌరగిరి జలవికాస పతకం ప్రారంభోత్సవంలో పాల్గొన్న

# ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

నేడు నాగర్ కర్నూలు జిల్లాలో సీఎం రేవంత్‌రెడ్డీతోపాటు ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ పర్యటన రూ.12,600 కోట్లతో ఇందిరా సౌరగిరి జల వికాస పథకం ప్రారంభోత్సవం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా షబ్బీర్ ఆలీ గారు మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేద గిరిజనుడికి పోడు భూమి అందించి సౌర విద్యుత్ ఏర్పాటుచేసి ఆ భూమికి సాగునీరు అందించి పంట పండించడానికి రైతు భరోసా పథకం ద్వారా పైసలందించి పండిన పంటకు గిట్టుబాటు ధర పెట్టీ ప్రభుత్వమే కొని వారిని ఆదుకోవడం కాంగ్రెస్ ప్రభుత్వానికే సాధ్యంపోడు భూముల పట్టాలి ఇచ్చిందే కాంగ్రెస్ ప్రభుత్వం నేడు ఉచిత సోలార్ పంపు సెట్లు అందించి వారిని ఆర్థికంగా బలపడేందుకు కృషి చేసే పథకమే. ఇందిర సౌర గిరి జల వికాసం. పథకం ఈరోజు అట్టహాసంగా (మిగతా 2లో)



## అర్హులకు విడతల వారీగా

# కారుణ్య నియామకాలు

### - పోలీసు శాఖ ఉద్యోగులు బాధ్యతగా విధులు నిర్వహించాలి

### - కామారెడ్డి ఎస్పి రాజేష్ చంద్ర

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



పోలీస్ శాఖ ఉద్యోగులు బాధ్యతతో విధులు నిర్వర్తించాలని శాఖకు మంచి పేరు తీసుకురావాలని కామారెడ్డి జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర సూచించారు. విధులలో మృతి చెందిన ఉద్యోగస్తుల కుటుంబాలకు విడతల వారీగా కారుణ్య నియామకాలు వస్తాయని కొత్తగా పోస్టులలో జాయిన్ అయిన ఉద్యోగులు సమర్థవంతంగా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని కామారెడ్డి జిల్లా ఎస్పీ ఎం రాజేష్ చంద్ర సూచించారు. పోలీస్ శాఖ లో విధులు నిర్వహిస్తూ చనిపోయిన రెండు కుటుంబాల సభ్యులకు కారుణ్య నియమాక పత్రాలను సోమవారం ఎస్పీ అందజేశారు. రోడ్డు ప్రమాదంలో చనిపోయిన కానిస్టేబుల్ వడ్ల రవి భార్య సౌఖ్య, అనారోగ్యంతో మృతి చెందిన ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ రమేష్ కుమార్తె మానస లకు పోలీస్ శాఖలో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగ కారుణ్య నియామక పత్రాలను ఎస్పీ రాజేష్ చంద్ర అందజేశారు. కొత్తగా పోలీస్ శాఖలో కారుణ్య నియామకాలలో జాయిన్ అయిన ఉద్యోగులు బాధ్యతగా విధులు (మిగతా 2లో)

## ఆలయ విగ్రహ ప్రతిష్టాపనలో

# పోచారం,కాసుల

**సూర్య - బాన్సువాడ**

బాన్సువాడ మండలం ఇబ్రహీంపేట్ గ్రామంలోని వీరాంజనేయ స్వామి ఆలయంలో సోమవారం హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజులు పాల్గొన్నారు. వేదపండితులు గోవింద్ శర్మ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు పూర్ణ కుంభంతో వారికి స్వాగతం పలికారు. అనంతరం పోచారం శ్రీనివాస్ రెడ్డి, కాసుల బాల రాజులు విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోచారం మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావన కలిగి ఉండాలని,ఆధ్యాత్మిక చింతన ద్వారనే మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. భగవంతుని ఆశిస్సులు నిత్యంప్రజలపై ఉండాలని ప్రార్థించామన్నారు. మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి, నియోజవర్గ నాయకులు, స్థానిక నాయకులు నారాయణరెడ్డి, హనుమాన్లు, ప్రవీణ్ రెడ్డి, సాయిలు పాల్గొన్నారు.



# పేదల సొంతింటి కలను నిజం చేసిన ప్రభుత్వం

### -కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర నారగౌడ్

సూర్య,లింగంపేట్

నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను కేటాయించి సొంతింటి కలను కాంగ్రెస్ ప్రభుత్వం సాకారం చేసిందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర నారగౌడ్ అన్నారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావ్ ఆదేశాల మేరకు సోమవారం ఆయన పంచాయతీ ఈవో శ్రవణ్ కుమార్ తో కలిసి లింగంపేట్ మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులకు భూమి పూజ చేసి మార్కెట్ ఇచ్చారు. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగ చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లను ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు నాణ్యత ప్రమాణాలతో నిర్మించు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జొన్నల రాజు,రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి రఫీ యొద్దిన్,మండల్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నగేష్,లింగంపేట్ టౌన్ అధ్యక్షుడు ప్రసాద్ గౌడ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కొడ రవి,కిరణ్, లక్ష్మీనారాయణ, సుజాత, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎల్లమయ్య, దూరిశెట్టి అశోక్, కుమ్మరి రాజు, వాహబ్,రాజు, సాయి రాం,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### మున్నూరు కాపుల ఆధ్వర్యంలో

## ఉత్తమ విద్యార్థులకు సన్మానం

సూర్య,బీర్కూర్

బీర్కూరు మండల కేంద్రంలోని కిష్టాపూర్ గ్రామంలో సోమవారం మున్నూరు కాపు సంఘ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇటీవల వెలువడినటువంటి పదవ



తరగతి , ప్రథమ మరియు ద్వితీ య ఫలితాలలో ఉత్తమ మార్కులు సాధించిన విగ్నేశ్వర్, గంగ ప్రసాద్, అరుణ్, అనూష, మైత్రి అను విద్యార్థులకు ఘనంగా సన్మానించారు. మున్నూరు కాపు మండల అధ్యక్షుడు మేకల విట్టల్ మాట్లాడుతూ విద్యా ర్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులకు మరియు గ్రామానికి పేరు ప్రతిష్టలు తీసుకువచ్చే విధంగా ముందుకు సాగాలని ప్రతి ఒక్క విద్యార్థి కష్టపడితే ఉత్తమ ఫలితాలు సాధించి ఉన్నత స్థానంలో నిలుస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు పుల్లేని బాబురావు, ప్రధాన కార్యదర్శి సత్యం, గ్రామ అధ్యక్షుడు శంకర్, సాయిలు, కొట్టే రాజు, ఎంగాయి శ్రీనివాస్ , కర్ణం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 104 ఫిర్యాదులు

సూర్య ఇందూర్

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్య తనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ



సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 104 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, డీపీఓ శ్రీనివాస్, ఏసీపీ వెంకటేశ్వర్ రెడ్డిలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా కొనసాగుతున్న మడేల్లయ్య ఉత్సవాలు

సూర్య- బిక్కనూర్

మండల కేంద్రంలోని స్థానిక మడేల్లయ్య ఆలయ 9వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న ఉత్సవాలలో సోమవారం మడివేలి మాచయ్య స్వామి- శీతాలమ్మల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ రజక సంఘ సభ్యులు కళ్యాణానికి సంబంధించిన



పుస్తె మట్టెలను డప్పు చప్పుల మధ్య పట్టణంలో ఊరేగింపు నిర్వహించి ఆలయానికి తీసుకువచ్చి కళ్యాణాన్ని నిర్వహించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, పట్టణ రజక సంఘ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అందజేత

సూర్య నిజాంసాగర్

మహమ్మద్ నగర్ మండలంలోని ముగ్ధంపూర్, సింగీతం గ్రామాల్లో సోమవారం ఇందిరమ్మ ఇండ్ల మంజూరు



పత్రాలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు మాజీ సర్పంచ్ సవాసింగ్, మాజీ ఎంపిటిసి శారద లతో కలిసి లబ్ధిదారు లకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందజేశారు. ముగ్ధంపూర్ లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మానానికి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలొ మాజీ ఎంపీటీసీ నాగభూషణం గౌడ్, మాజీ సర్పంచ్ గంగి రమేష్, ఆకాష్, మహమ్మద్ ఖాలిక్, సంతోష్ రాథోడ్, షేక్ మోయిన్, అతిక్ మోతిలాల్, గంగారాం, రషీద్ రఫీ అజయ్ కుమార్, కిష్టయ్య లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లు దేశానికి ఆదర్శం

సూర్య- బిక్కనూర్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం దేశానికే ఆదర్శమని, జిల్లా గ్రంథాల య



సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి చెప్పారు. సోమవారం మండలంలోని రామేశ్వర్ పల్లి లో లబ్ధిదారులకు ఆర్డర్ కాపీలతోపాటు భూమి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు త్వర త్వరగా ఇండ్ల నిర్మాణాన్ని చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, ఎమ్మార్వో శివప్రసాద్, ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి, గ్రామపంచాయతీ కార్యదర్శి శ్యామ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమేష్ రెడ్డి, సింగిల్ విండో సొసైటీ చైర్మన్ భూమిరెడ్డి, మాజీ డిసిసిబి చైర్మన్ ఎడ్ల రాజారెడ్డి, పాలకేంద్ర అధ్యక్షుడు తక్కల్ల రవీందర్ రెడ్డి, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు సూర్య కాంత్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏనుగు శ్రీనివాసరెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఏలేటి బాపు రెడ్డి, బత్తిని రాజేందర్, ప్రణయ్, వినోద్ గౌడ్, చేపూరి రాజు, గ్రామా రెడ్డి సంఘ అధ్యక్షుడు కృష్ణారెడ్డి లబ్ధిదారులు ఉన్నారు

## నేటి నుంచి ఉపాధ్యాయులకు శిక్షణ

సూర్య- బాన్సువాడ



బాన్సువాడ డివిజన్ పరిధిలోని ప్రభుత్వ ఉపాధ్యాయులకు మంగళవారం నుంచి శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు బాన్సువాడ విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావు తెలిపారు. జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులకు, జెడ్పి బాలుర ఉన్నత పాఠశాలలో బయోసైన్స్ ఉపాధ్యాయులకు, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హిందీ ఉపాధ్యాయులకు, జెడ్పిహెచ్ఎస్ కోన బాన్సువాడ పాఠశాలలో ఫిజికల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయులకు శిక్షణ నిర్వహించనున్నట్లు తెలిపారు. అదే విదంగా బాన్సువాడ మండలం ఎస్ జి టి, ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులకు జడ్పీహెచ్ఎస్ బోర్లం పాఠశాలలో మండల స్థాయి శిక్షణ నిర్వహించినట్లు తెలిపారు.

## అనుమతులు లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

సూర్య- బాన్సువాడ

బాన్సువాడ పట్టణంలో అనుమతు లులేని పాఠశాలలలో అడ్మిషన్లు తీసుకుంటున్నారని, విద్యాశాఖ వారిపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యద ర్శి రఘురాం



డిమాండ్ చేశారు. సోమవారం బాన్సువాడ సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఇంచార్జ్ డిప్యూటీ తహసిల్దార్ నవీన్ కు ఏఐఎస్ఎఫ్, ఎల్ఎస్ఓ, ఎస్ఎఫ్ఐ నాయకులు వినతిపత్రం అందజేశారు. శ్రీ చైతన్య విద్యా సంస్థ విద్యాశాఖ నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా అడ్మిషన్లు నిర్వహిస్తున్నారని వినతి పత్రంలో పేర్కొన్నారు. కార్పొరేట్ విద్యా సంస్థ పై చర్యలు తీసుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ఎస్ఓ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు జీవన్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు అజయ్, ఏఐఎస్ఎఫ్ బాన్సువాడ మండల కన్వీనర్ వంశీ తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షానికి దెబ్బతిన్న ఇండ్లు

### -గాలికి ఎగిరిపోయిన ఇండ్ల పై కప్పు రేకులు

సూర్య నిజాంసాగర్

మహమ్మద్ నగర్ మండలంలోని గిర్నితాండ గ్రామపంచాయతీ పరిధిలోని నడిమి తండాలో ఆదివారం కురిసిన అకాల వర్షం, గాలి



దుమారానికి 6 ఇండ్లు దెబ్బతిన్నాయి. అకాల వర్షంతో పాటు గాలి దుమారం ఎక్కువగా వీయడంతో కడావత్ మీనా, ధరావత్ చందర్ లకు చెందిన రేకుల ఇండ్లపై ఉన్న రేకులు ఎగిరిపోయి వేరే వారి ఇండ్లపై పడడంతో ఆ ఇండ్లు సైతం పాక్షికంగా దెబ్బతిన్నాయి. కడావత్ లక్ష్మి కడావత్ భూలి బాయి కడావత్ మోతీలాల్, కడవాత్ కిషన్ లకు చెందిన పెంకుటిండ్లు సైతం దెబ్బతిన్నాయి. దెబ్బతిన్న ఇండ్లను మహమ్మద్ నగర్ తహసిల్దార్ సవాయిసింగ్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ పండరి లు సోమవారం తండాలోకి వెళ్లి దెబ్బతిన్న ఇండ్లను పరిశీలించి బాధితుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. దెబ్బతిన్న ఇండ్ల వివరాల నివేదికను ఉన్నతాధికారులకు సమర్పిస్తామని తహసిల్దార్ తెలిపారు. ఇండ్లు దెబ్బతిన్న తండావాసులు తమ కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు మార్కింగ్ చేశారు

సూర్య బాల్కొండ

బాల్కొండ మండలం వన్నెల్ బి గ్రామం లో ఇందిరామ్మ ఇళ్ల లబ్ది దారులకు మార్కింగ్ చేసారు, ఇల్లు లేని నీరు పేదలకు ఇల్లు ఇవ్వడం



అంటే సోనియామ్మ ఇచ్చిన వరం అంటూ సిఎం రేవంత్ రెడ్డికి, బాల్కొండ నియోజకవర్గం ఇంచార్జి ముత్యాల సునీల్ రెడ్డికి, కృతజ్ఞతలు తెలియచేసారు, ఈ కార్యక్రమం లొ,ఎంపీడీఓ విజయ్ భాస్కర్ రెడ్డి, ఎంపీఓ గంగా మోహన్, కార్యదర్శి శేఖర్,కారోబార్ భూషణ్, ఏ ఎమ్ సి డైరెక్టర్ పబ్బ రాజేష్, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు ఎల్లన్న గారి చిన్న దేవేందర్, ఆర్మూర్ రాజు,ఇందిరామ్మా సభ్యులు,అధికారులు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫ్యాన్ కు ఉరేసుకొని యువకుని ఆత్మహత్య

సూర్య నిజాంసాగర్

మండలంలోని చిన్న ఆరేపల్లి గ్రామంలో కొంకుల రాకేష్ అనే యువకుడు ఇంట్లో సీలింగ్ ఫ్యాన్ కు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్ప డ్డాడు. నిజాం సాగర్



ఎస్సై శివకు మార్ తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. కొంకుల రాకేష్ (20) అనే యువకుడు తరచుగా ఫోన్లో మాట్లాడుతూ ఉండడంతో యువకుని తండ్రి కొంకుల గంగారం ఫోన్లో ఎక్కువసేపు ఎందుకు మాట్లాడుతున్నావ్ అని ప్రశ్నించడంతో కొడుకు కొంకుల రాకేష్ సోమవారం ఉదయం ఇంట్లోనే సీలింగ్ ఫ్యాన్ కు చీరతో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు అని తెలిపారు. మృతుని తండ్రి కొంకుల గంగారాం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బాన్సువాడ ప్రభుత్వాసుపత్రికి తరలించడం జరిగిందన్నారు.

# అక్రమ అధికారులకు వరం ప్రత్యేక అధికారి పాలన

**సూర్య- నవీపేట్:**
ప్రత్యేక అధికారుల పాలన కొంతమంది గ్రామ పంచాయతీ కార్యదర్శులకు వరంగా మారింది. అడిగే వారు లేకపోవడంతో ఉన్నది లేనట్టుగా చూపించి అమాయక ప్రజలను నిలువునా దోచుకుంటున్నారు. వివరాల్లోకి వెళ్తే మండలంలో గల అనంతగిరి గ్రామానికి చెందిన తాజా మాజీ ఉప సర్పంచ్ గౌరు పల్లెమ్మ, కూతురు గౌరు స్వర్ణలత 2010లో ఇంటిని కొనుగోలు చేసి 2017లో తన పేరున మార్చుకుని గ్రామపంచాయతీలో ఇంటి పన్ను కూడా గతంలో చెల్లించింది. ప్రస్తుతం అనంతగిరి గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న పాపేశ్వర్ రావు స్వర్ణలతను పిలిచి మీరు గతంలో కొనుగోలు చేసిన ఇల్లు నీ పేరున మార్పిడి కాలేదని. మార్పిడి చేసుకోకపోతే ఇబ్బందులు కలుగుతాయని తెలుపగా అతని




మాయమాటలు నమ్మిన స్వర్ణలత తన పేరున మార్పిడి చేయాలని ఆయనను కోరగా పేరు మార్పిడి చేయడానికి 13 వేల రూపాయలు ఖర్చు అవుతుందని తెలుపగా కార్యదర్శి మాటలు నమ్మిన బాధితురాలు 13 వేల రూపాయలను అతనికి ముట్టచెప్పినట్లు ఆరోపించింది. అతని మాటలపై అనుమానం వచ్చి గ్రామపంచాయతీ రికార్డును తనిఖీ చేయగా రికార్డులో ఉన్న ఆమె పేరును తొలగించి అమ్మిన వారి పేరును నమోదు చేశాడు. ఆన్లైన్లో చూసుకోగా 2017లోనే తన పేరున ఇల్లు మార్పిడి జరిగినట్టు తెలిసింది. గ్రామ ఉపసర్పంచ్ గా విధులు నిర్వహించిన పల్లెమ్మ కుటుంబ సభ్యులనే కార్యదర్శి బురిడీ కొట్టించడంతో సామాన్య ప్రజల పరిస్థితి ఏంటని గ్రామ ప్రజలు విస్మయానికి గురవుతున్నారు. ఇట్టి విషయమై బాధితురాలు ఫోన్ లో జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ కు విన్నవించగా మండల పంచాయతీ అధికారిని కలవమని తెలపడంతో జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాల మేరకు సోమవారం మండల పంచాయతీ అధికారి రామకృష్ణ ను కలిసి అనంతగిరి గ్రామపంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని వినతి పత్రం అందజేశారు

# భవానిపేటలో జిలిటన్ స్టిక్స్,డిటో నేటర్ లభ్యం

**-పర్మిషన్ లేనిది పేలుడు పదార్థాలు ఉపయోగిస్తే చట్ట రిత్య చర్యలు -ఎస్సై వెంకట్ రావ్**

**సూర్య,లింగంపేట్**
లింగంపేట్ మండలంలోని భవానిపేట్ గ్రామంలో సోమవారం దర్శనం సిద్దిరాములు వ్యవసాయ పొలంలో జిలిటెన్ స్టిక్స్,ఒక డిటో నేటర్ లభ్యమైనట్లు లింగంపేట ఎస్సై వెంకట్రావ్ తెలిపారు.సోమవారం బండరాలను తొలగించేందుకు గ్రామానికి చెందిన దర్శనం సిద్ధిరాములు తన పొలాన్ని డెవలప్మెంట్ చేసేందుకు పొలంలో ఉన్న పెద్ద బండరాయిని తొలగించేందుకు జిల్టన్ స్టిక్స్ తో బ్లాస్టింగ్



చేసారు.మరికొన్ని జిల్టన్ స్టిక్స్ పేలలేదని గ్రహించిన పోలీసులు మంగళవారం బాంబు స్క్వాడ్,డాగ్ స్క్వాడ్ తో తనిఖీలు చేపట్టగా జిలిటెన్ స్టిక్స్,ఒక డిటోనేటర్ లభ్యమైనట్టు ఆయన పేర్కొన్నారు.పర్మిషన్ లేకుండా గ్రామ పరిసర ప్రాంతాల్లో గాని ఇంకెక్కడైనా పేలుడు పదార్థాలు ఉపయోగిస్తే చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.ఈ తనిఖీల్లో లింగంపేట్ ప్రొబిషన్ ఎస్సై రాఘవేంద్ర, డాగ్ స్క్వాడ్,బాంబు స్కాడ్ బృందం బాలకృష్ణ, లింగంపేట్ పోలీసులు మురళి,డ్రైవర్ ఏఆర్ కానిస్టేబుల్ రవిందర్ పాల్గొన్నారు.

## సైనుకుల వెంటే మేము - ఇందూర్ ప్రజలు

**సూర్య - మోపాల్**
ఆపరేషన్ సిందూర్ లో తమ ప్రాణాలను ఫణంగా పెట్టి దేశాన్ని కాపాడిన సైనుకుల వెంటే మేము అంటు ఇందూర్ ప్రజలు, దేశ ప్రజలందరూ ఒక్కటై సైనుకుల వెంట నిలవడం గర్వంగా ఉందని అర్బన్ ఎమ్మెల్యే దన్ పాల్ సూర్య




నారాయణ అన్నారు. ఉగ్రవాదాన్ని పెంచి పోసిస్తూ ప్రజల ప్రాణాలను తీసిన పాకిస్తాన్ ఉగ్రవాదులను మన సైనుకులు తగిన గుణపాఠం చేప్పారని అన్నారు. ఆపరేషన్ సిందూర్ విజయం, త్రివిధ దళాల సేవలకు కృతజ్ఞతగా సిటిజన్ ఫర్ నేషనల్ సెక్యూరిటీ ఇందూర్ జిల్లా ఆధ్వర్యంలో మేము సైతం దేశం కోసం అనే నినాదంతో సోమవారం సాయంత్రం నిజామాబాద్ నగరంలోని శివాజీ చౌక్, ఆర్ఆర్ చౌరస్తా వద్ద తిరంగా యాత్ర కార్యక్రమాన్ని అర్బన్ ఎమ్మెల్యే దన్ పాల్ సూర్య నారాయణ, పసుపు బోర్డు ఛైర్మెన్ పల్లె గంగారెడ్డి, జిల్లా అధ్యక్షులు దినేష్ కుల కర్ణి,ఎండల లక్ష్మి నారాయణ,స్రవంతి రెడ్డి,హిందూ సంఘాల నాయకులు, అధ్యక్షులు,ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.భారత మాత వేసాధారణాలతో, సైనుకుల వేసాధారణాలతో,చిన్నారులు ప్రత్యేక ఆకర్షణ తో నిలిచారు.అదే విదంగా భారీ భారతమాత విగ్రహం ప్రత్యేక ఆకర్షంగానిలిచింది. భారత్ మాతాకీ జై అంటూ నినాదాలతో ర్యాలీలో ఎంతో ఉత్సహంగా పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటు అధ్యక్షులు గా సిద్దంశెట్టి వెంకటేశం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**
కామారెడ్డి పట్టణ ంలోని హరితా కాలనీ లో నిన్న నూతనంగా ఆర్యవైశ్య సంఘం ఏర్పాటైంది. ఈ నూతన సంఘానికి



"వాసవి హరిత ఆర్యవైశ్య సంఘం" అని నామకరణం చేశారు.నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులు: అధ్యక్షులు: సిద్ధంశెట్టి వెంకటేశం సెక్రటరీ: చిదురా ప్రశాంత్ క్యాషియర్: బంధం శ్రీను వైస్ ప్రెసిడెంట్: కొమరిసేటి గంగరాజులు జాయింట్ సెక్రటరీ: జాలిగాం రామకృష్ణ నూతనంగా ఎన్నికైన కార్యవ ర్గానికి సంఘ సభ్యులు శు భాకాంక్షలు తెలిపారు. ఈ సంఘం హరితా కాలనీలోని ఆర్యవైశ్యుల అభివృద్ధికి మరియు ఐక్యతకు కృషి చేస్తుందని ఆశిస్తున్నాము.వాసవి హరిత ఆర్యవైశ్య సంఘం. ఈ సందర్భంగా నూత నంగా ఎన్నికైన అధ్యక్షులు సిద్ధంశెట్టి వెంకటేశం మాట్లాడుతూ మా వర్గానికి సంబంధించిన ఏవైనా సమస్యలు ఉన్నచో అందరం కూర్చుని మాట్లాడుకుంటామని అంతేకాకుండా మా కాలనీలో కూడా ఎటువంటి సమస్యలు తలెత్తిన వాటిని పరిష్కరించు కునే శక్తి మాకు ఉన్నదని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు అందరం కలిసికట్టుగా ఏ నిర్ణయం అయినా తీసుకుంటామన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ

**సూర్య కమ్మర్ పల్లి**
బాల్కొండ నియోజకవర్గం లో కమ్మర్ పల్లి మండల కేంద్రంతో పాటు బషీరాబాద్, చౌట్ పల్లి, అమీర్ నగర్ గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి కాంగ్రెస్ నాయకులు సోమవారం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరి ఇప్పిచ్చిన జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు, బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జ్ ముత్యాల సునీల్ కుమార్ కు ప్రత్యేక



ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చింత రాజ శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ పాలేపు నరసయ్య, వైస్ చైర్మన్ సుంకెట బుచ్చన్న, మండల అధ్యక్షుడు సుంకేట రవి, జిల్లా కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పడిగేలా ప్రవీణ్, భుచ్చి మల్లయ్య, పంచాయితీ సెక్రటరీలు, ఇందిరమ్మ లబ్ధిదరులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేత

**సూర్య,లింగంపేట్**
లింగంపేట్ మండలంలోని కొండాపూర్,కంచుమల్ గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారుల ఇంటి నిర్మాణానికి సోమ వారం మండల యువజన



కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర రామకృష్ణ గౌడ్ భూమి పూజ చేసి మార్కౌట్ ఇచ్చారు.ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావ్ ఆదేశాల మేరకు మంజూరి పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు నాణ్యత ప్రమాణాలతో ఇండ్లు నిర్మాణం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్ర మంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఇందిరమ్మ కమిటీ అధ్యక్షుడు కమ్మరి సిద్ధు,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బట్టు కాశీరాం,బెస్ట్ సాయిలు, సంగాగౌడ్,రవి,అంజి,సురేష్ గౌడ్,శివ, గంగా గౌడ్,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ

**సూర్య మాక్లూర్**
మండలంలోని ధర్మోర,చిక్లీ, గుంజీలి, వల్లాభపూర్ గ్రామలలో సోమవారం ఇందిరమ్మ నిర్మాణానికి అధికారులు,కాంగ్రెస్ నాయకులు భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. లబ్ధిదారులకు ఇంటిని నిర్మించుకొని ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకో



వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో విండో ఛైర్మెన్ అశోక్,ఎంపీడీవో లక్ష్మారెడ్డి,ఎంపీఓ శ్రీనివాస్, షబ్బీర్, రమేష్,నరేష్, బోజన్న, సంజీవ్, మోహన్,తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బాలు ను సన్మానించిన శ్లోక పాఠశాల యాజమాన్యం

**- జాతీయస్థాయి పురస్కారాన్ని అందుకోవడం అభినందనీయం**

**సూర్య కామారెడ్డి జిల్లాప్రతినిధి**
కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర ఛైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు వెలుగు జాతీయ పురస్కారాన్ని పొందిన సందర్భంగా శ్లోక ఇన్నోవేటివ్ పాఠశాల సెక్రటరీ,కరస్పాండెంట్ జలిగామ శ్రీకాంత్ సన్మానించడం




జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం రాష్ట్రవ్యాప్తంగా రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నామని,రక్తదానం ప్రాణదానంతో సమానమని రక్తదానానికి ముందుకు వస్తున్న రక్తదాతలకు,సహకరిస్తున్న వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.శ్లోక పాఠశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేసారు.

## వ్యక్తి అదృశ్యం కేసు నమోదు చేసిన ఎస్సై బొజ్జ మహేష్

**సూర్య ఎల్లారెడ్డి**
ఎల్లారెడ్డి మండల కేంద్రానికి చెందిన గుసక సిద్ధిరాము లు కూలి పని చేసుకుని జీవనం సాగిస్తున్నట్లు ఈ నెల 17న ఉదయం 6:30 గంటలకు ఇంట్లో కూలి పనికి వెళ్తున్నానని చెప్పి ఇంటి నుండి వెళ్లి తిరిగి రాలేదు దీంతో అతని కోసం కుటుంబ సభ్యులు వెతకగా తన ఆచూకీ ఎక్కడ లభించకపోవడంతో అతని భార్య



అయిన గూస్క దుర్గావేణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సీ బొజ్జ మహేష్ తెలిపారు.

## బిఆర్ స్ పార్టీ నాయకుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి

**సూర్య కమ్మర్ పల్లి**
నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం కమ్మర్ పల్లి మండ ల కేంద్రంలోని ఇటీవల బిఅర్ స్ మండల నాయకులు హల్దే శ్రీని వాస్ అమ్మ గత వారం రోజుల



క్రిందట మృతి చెందడంతో సోమవారం రోజున మాజీ మంత్రి ఎమ్మెల్యే వేములు ప్రశాంత్ రెడ్డి వారి కుటుంబాన్ని పారమర్శించి ధైర్యాన్ని నింపడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ స్ పార్టీ మండల అధ్యక్షుడు సొసైటీ చైర్మన్ రేగుంట దేవేందర్,మాజీ ఎంపీటీసీ మైలారం సుధాకర్ బద్దం రాజేశ్వర్,పార్టీ నాయకులు ఇతరులు పాల్గొన్నారు.

# కేసుల విచారణలో నాణ్యతే లక్ష్యంగా విధులు నిర్వర్తించాలి

## - రైటర్లతో సమీక్షలో ఎస్పీ రాజేష్ చంద్ర మార్గనిర్దేశం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఈరోజు జిల్లా ఎస్పీ శ్రీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ గారు స్టేషన్ రైటర్లు, సీఐ మరియు డీఎస్పీ ఆఫీస్ రైటర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు రైటర్లను ఉద్దేశించి మాట్లాడుతూ, కేసుల దర్యాప్తు, విచారణ మరియు పరిశోధనలో నాణ్యతా ప్రమాణాలను






ఖచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ముఖ్యంగా CCTNS లో కేసులకు సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు ఆన్లైన్‌లో అప్‌డేట్ అవుతుండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.సాక్షుల, ప్రత్యక్ష సాక్షుల వాంగ్మూలాలు ప్రతి కేసులో ఎంతో ప్రభావం చూపుతాయని వివరించిన ఎస్పీ గారు, తప్పుడు వాంగ్మూలాలు లేదా నేరస్థులకు అనుకూలంగా ఇచ్చే స్టేట్‌మెంట్లు కేసుకు భంగం కలిగిస్తాయని తెలిపారు. ఎఫ్ఐఆర్ నుంచి చార్జ్‌షీట్ వరకు అన్ని వివరాలు సమగ్రంగా, స్పష్టంగా నమోదు చేయాలని, ఒక్క అంశంలో కూడా తప్పులు దొర్లకుండా పూర్తి చేయాల్సిన బాధ్యత ప్రతి రైటర్‌కు ఉందని తెలిపారు. బాధితుడికి న్యాయం జరిగే విధంగా విచారణ చేయాల్సిన అవసరం ఎంతగానో ఉందని పేర్కొన్నారు."బాధితునికి సమయానికి న్యాయం లభిస్తేనే చట్టంపై విశ్వాసం పెరుగుతుంది. అదే పోలీస్ బాధ్యత," అని ఎస్పీ గారు వివరించారు. ఈ సమావేశంలో డీసీఆర్బీ సీఐ శ్రీ మురళి గారు, ఇతర పోలీస్ అధికారులు మరియు రైటర్లు పాల్గొన్నారు.

# కోర్టు పేచీలకు గైర్హాజరు అయినందున ఇద్దరికీరిమాండ్ విధించిన జడ్జి

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలో పలు కేసుల్లో నిందితులుగా ఉన్న ధరావత్ రమేష్ , మక్కల గంగాధర్ గత కొన్ని రోజులుగా కోర్టు పేచీలకు హాజరుకాలేదు. ఈ నేపథ్యంలో మేజిస్ట్రేట్ వారిపై నాన్‌బెయిలబుల్ వారంట్లు జారీ చేశారు.ఈ వారెంట్లను అమలు చేసిన ఎల్లారెడ్డి పోలీసులు, నిందితులను కోర్టులో హాజరుపరిచారు. విచారణ అనంతరం మేజిస్ట్రేట్ ఇద్దరు నిందితులకు 14 రోజుల రిమాండ్ విధించారు.ఈ సందర్భంగా ఎల్లారెడ్డి ఎస్ఐ బొజ్జ మహేష్ మాట్లాడుతూ "కోర్టు పేచీలకు హాజరుకాని వ్యక్తులు కోర్టు ధిక్కరణకు పాల్పడిన వారిగా పరిగణించబడతారు. అలాంటి వ్యక్తులు జైలుకు వెళ్లాల్సి వస్తుంది," అని పేర్కొన్నారు.

## మున్నూరు కాపుల ఆధ్వర్యంలో

# ఉత్తమ విద్యార్థులకు సన్మానం

**సూర్య,బీర్కూర్**

బీర్కూరు మండల కేంద్రంలోని కిష్టాపూర్ గ్రామంలో సోమవారం మున్నూరు కాపు సంఘ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇటీవల వెలువడినటువంటి పదవ తరగతి , ప్రథమ మరియు ద్వితీ య ఫలితాలలో ఉత్తమ మార్కులు సాధించిన విగ్నేశ్వర్, గంగ ప్రసాద్, అరుణ్, అనూష, మైత్రి అను విద్యార్థులకు ఘనంగా సన్మానించారు. మున్నూరు కాపు మండల అధ్యక్షుడు మేకల విట్టల్ మాట్లాడుతూ విద్యా ర్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులకు మరియు గ్రామానికి పేరు ప్రతిష్టలు తీసుకువచ్చే విధంగా ముందుకు సాగాలని ప్రతి ఒక్క విద్యార్థి కష్టపడితే ఉత్తమ ఫలితాలు సాధించి ఉన్నత స్థానంలో నిలుస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు పుల్లేని బాబురావు, ప్రధాన కార్యదర్శి సత్యం, గ్రామ అధ్యక్షుడు శంకర్, సాయిలు, కొట్టే రాజు, ఎంగాయి శ్రీనివాస్ , కర్ణం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 104 ఫిర్యాదులు

**సూర్య ఇందూర్**

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్య తనిస్తూ ఫిర్యాదు లను సత్వరమే పరిష్కరిం చాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచిం చారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 104 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, డీపీఓ శ్రీనివాస్, ఏసీపీ వెంకటేశ్వర్ రెడ్డిలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సామరస్య పూర్వకంగా సమస్యల పరిష్కార మార్గమే సామూహిక మధ్యవర్తిత్వ కేంద్రం యొక్క ప్రాధాన ఉద్దేశము..

## - జిల్లా ప్రధాన న్యాయమూర్తి భరత లక్ష్మి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



నగరంలోని దుబ్బ రోడ్డులోగల ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సామూహిక మధ్యవర్తిత్వ కేంద్రాన్ని జిల్లా ప్రధాన న్యాయ మూర్తి భరత లక్ష్మి చేతుల మీదుగా ప్రారంభించారు అనంతరం ఆమె మాట్లాడుతూ దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు మార్గదర్శకాల మేరకుఈ మధ్యవర్తిత్వ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కొంత మంది తటస్థ వ్యక్తులకు ఎంపిక చేసి వారికి శిక్షణ కల్పించి ఈ కేంద్ర నిర్వహణ భాదతను అప్పగించటం జరుగుతుందన్నారు ఒక్కో కేంద్రంలో 5 చొప్పున కమ్యునిటి మీడియేషన్ వాలంటీర్స్ ఉంటారని వివరించారు..... ప్రధానంగా ఈ మధ్యవర్తిత్వ కేంద్రం ద్వారా సామరస్య పూర్వకంగా సమస్యలను పరిష్కరించుకుంటారు తగాదా పడే వ్యక్తులు నిష్పక్షపాత,తటస్థ మధ్యవర్తి ద్వారా ఐచ్ఛికంగా సహకరించుకుని వివాదాలు పరిష్కరించుకునే అవకాశం ఉంటుందన్నారు అనంతరం ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి & సివియర్ సివిల్ జడ్జ్ జి.ఉదయ్ భాస్కర్ రావ్, ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు మద్దుకూరి సాయిబాబు సంస్థ ప్రతినిధులు ఇతర మధ్యవర్తిత్వ కేంద్ర నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు

# ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటు అధ్యక్షులు గా సిద్ధంశెట్టి వెంకటేశం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి పట్టణ ంలోని హరితా కాలనీ లో నిన్న నూతనంగా ఆర్యవైశ్య సంఘం ఏర్పాటైంది. ఈ నూతన సంఘానికి "వాసవి హరిత ఆర్యవైశ్య సంఘం" అని నామకరణం చేశారు.నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులు: అధ్యక్షులు: సిద్ధంశెట్టి వెంకటేశం సెక్రటరీ: చిదురా ప్రశాంత్ క్యాషియర్: బంధం శ్రీను వైస్ ప్రెసిడెంట్: కొమరిసేటి గంగరాజులు జాయింట్ సెక్రటరీ: జాలిగాం రామకృష్ణ నూతనంగా ఎన్నికైన కార్యవ ర్గానికి సంఘ సభ్యులు శు భాకాంక్షలు తెలిపారు. ఈ సంఘం హరితా కాలనీలోని ఆర్యవైశ్యుల అభివృద్ధికి మరియు ఐక్యతకు కృషి చేస్తుందని ఆశిస్తున్నాము.వాసవి హరిత ఆర్యవైశ్య సంఘం. ఈ సందర్భంగా నూత నంగా ఎన్నికైన అధ్యక్షులు సిద్ధంశెట్టి వెంకటేశం మాట్లాడుతూ మా వర్గానికి సంబంధించిన ఏవైనా సమస్యలు ఉన్నచో అందరం కూర్చుని మాట్లాడుకుంటామని అంతేకాకుండా మా కాలనీలో కూడా ఎటువంటి సమస్యలు తలెత్తిన వాటిని పరిష్కరించుకునే శక్తి మాకు ఉన్నదని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు అందరం కలిసికట్టుగా ఏ నిర్ణయం అయినా తీసుకుంటామన్నారు.

# నేటి నుంచి ఉపాధ్యాయులకు శిక్షణ

**సూర్య- బాన్సువాడ**

బాన్సువాడ డివిజన్ పరిధిలోని ప్రభుత్వ ఉపాధ్యా యులకు మంగళవారం నుంచి శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు బాన్సువాడ విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావు తెలిపారు.

# అనుమతులు లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

**సూర్య- బాన్సువాడ**

బాన్సువాడ పట్టణంలో అనుమతు లులేని పాఠశాల లలో అడ్మిషన్లు తీసుకుంటు న్నారని, విద్యాశాఖ వారిపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యద ర్శి రఘురాం డిమాండ్ చేశారు. సోమవారం బాన్సువాడ సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఇంచార్జ్ డిప్యూటీ తహసిల్దార్ నవీన్ కు ఏఐఎస్ఎఫ్, ఎల్ఎస్ఓ, ఎస్ఎఫ్ఐ నాయకులు వినతిపత్రం అందజేశారు. శ్రీ చైతన్య విద్యా సంస్థ విద్యాశాఖ నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా అడ్మిషన్లు నిర్వహిస్తున్నారని వినతి పత్రంలో పేర్కొన్నారు. కార్పొరేట్ విద్యా సంస్థ పై చర్యలు తీసుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ఎస్ఓ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు జీవన్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు అజయ్, ఏఐఎస్ఎఫ్ బాన్సువాడ మండల కన్వీనర్ వంశీ తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షానికి దెబ్బతిన్న ఇండ్లు

## -గాలికి ఎగిరిపోయిన ఇండ్ల పై కప్పు రేకులు

**సూర్య నిజాంసాగర్**

మహమ్మద్ నగర్ మండలంలోని గిర్నితాండ గ్రామపం చాయతీ పరిధిలోని నడిమి తండాలో ఆదివారం కురిసిన అకాల వర్షం, గాలి దుమారానికి 6 ఇండ్లు దెబ్బతిన్నాయి. అకాల వర్షంతో పాటు గాలి దుమారం ఎక్కువగా వీయడంతో కడావత్ మీనా, ధరావత్ చందర్ లకు చెందిన రేకుల ఇండ్లపై ఉన్న రేకులు ఎగిరిపోయి వేరే వారి ఇండ్లపై పడడంతో ఆ ఇండ్లు సైతం పాక్షికంగా దెబ్బతిన్నాయి. కడావత్ లక్ష్మి కడావత్ భూలి బాయి కడావత్ మోతీలాల్, కడవాత్ కిషన్ లకు చెందిన పెంకుటిండ్లు సైతం దెబ్బతిన్నాయి. దెబ్బతిన్న ఇండ్లను మహమ్మద్ నగర్ తహసిల్దార్ సవాయిసింగ్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ పండరి లు సోమవారం తండాలోకి వెళ్లి దెబ్బతిన్న ఇండ్లను పరిశీలించి బాధితుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. దెబ్బతిన్న ఇండ్ల వివరాల నివేదికను ఉన్నతాధికారులకు సమర్పిస్తామని తహసిల్దార్ తెలిపారు. ఇండ్లు దెబ్బతిన్న తండావాసులు తమ కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

# ఇందిరమ్మ ఇండ్లకు మార్కింగ్ చేశారు

**సూర్య బాల్కొండ**

బాల్కొండ మండలం వన్నెల్ బి గ్రామం లో ఇందిరామ్మా ఇళ్ల లబ్ధి దారులకు మార్కింగ్ చేసారు, ఇల్లు లేని నీరు పేదలకు ఇల్లు ఇవ్వడం అంటే సోనియామ్మ ఇచ్చిన వరం అంటూ సిఎం రేవంత్ రెడ్డికి, బాల్కొండ నియోజకవర్గం ఇంచార్జి ముత్యాల సునీల్ రెడ్డికి, కృతజ్ఞతలు తెలియచేసారు, ఈ కార్యక్రమం లో,ఎంపీడీఓ విజయ్ భాస్కర్ రెడ్డి, ఎంపీఓ గంగా మోహన్, కార్యదర్శి శేఖర్,కారోబార్ భూషణ్, ఏ ఎమ్ సి డైరెక్టర్ పబ్బ రాజేష్, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు ఎల్లన్న గారి చిన్న దేవేందర్, ఆర్మూర్ రాజు,ఇందిరామ్మా సభ్యులు,అధికారులు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఫ్యాన్ కు ఉరేసుకొని యువకుని ఆత్మహత్య

**సూర్య నిజాంసాగర్**

మండలంలోని చిన్న ఆరేపల్లి గ్రామంలో కొంకుల రాకేష్ అనే యువకుడు ఇంట్లో సీలింగ్ ఫ్యాన్ కు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్ప డ్డాడు. నిజాం సాగర్ ఎస్సై శివకు మార్ తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. కొంకుల రాకేష్ (20) అనే యువకుడు తరచుగా ఫోన్లో మాట్లాడుతూ ఉండడంతో యువకుని తండ్రి కొంకుల గంగారం ఫోన్లో ఎక్కువసేపు ఎందుకు మాట్లాడుతున్నావ్ అని ప్రశ్నించడంతో కొడుకు కొంకుల రాకేష్ సోమవారం ఉదయం ఇంట్లోనే సీలింగ్ ఫ్యాన్ కు చీరతో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు అని తెలిపారు. మృతుని తండ్రి కొంకుల గంగారాం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బాన్సువాడ ప్రభుత్వాసుపత్రికి తరలించడం జరిగిందన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు దేశానికి ఆదర్శం

**సూర్య- బిక్కనూర్**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం దేశానికే ఆదర్శ మని, జిల్లా గ్రంథాల య సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి చెప్పారు. సోమవారం మండలంలోని రామేశ్వర్ పల్లి లో లబ్ధిదారులకు ఆర్డర్ కాపీలతోపాటు భూమి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు త్వర త్వరగా ఇండ్ల నిర్మాణాన్ని చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, ఎమ్మార్వో శివప్రసాద్, ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి, గ్రామపంచాయతీ కార్యదర్శి శ్యామ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమేష్ రెడ్డి, సింగిల్ విండో సొసైటీ చైర్మన్ భూమిరెడ్డి, మాజీ డిసిసిబి చైర్మన్ ఎడ్ల రాజారెడ్డి, పాలకేంద్ర అధ్యక్షుడు తక్కల్ల రవీందర్ రెడ్డి, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు సూర్య కాంత్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏనుగు శ్రీనివాసరెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఏలేటి బాపు రెడ్డి, బత్తిని రాజేందర్, ప్రణయ్, వినోద్ గౌడ్, చేపూరి రాజు, గ్రామా రెడ్డి సంఘ అధ్యక్షుడు కృష్ణారెడ్డి లబ్ధిదారులు ఉన్నారు